

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## పోషకాహారం అందించడానికి పటిష్టమైన ప్రణాళిక తయారు చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త** పెరుగుదలలేని, బరువుతక్కువగా ఉన్న చిన్నపిల్లలకు వైద్య సదుపాయం,పోషకాహారం అందించడానికి పటిష్టమైన ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు.పిల్లల్లో పౌష్టికాహార లోపం,ప్రత్యేక అవసరాలుగల పిల్లలు,కంటి వెలుగు తదితర అంశాలపై కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ,ఐసిడిఎస్,విద్యాశాఖ అధికారులతో మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో జరిగిన సమావేశంలో చర్చించారు.పౌష్టికాహార లోపం వల్ల బరువు,పెరుగుదల తక్కువ ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు,సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతినెలా 1నుండి 10వ తేదీలోగా పిల్లల బరువు,ఎత్తు, కొలతలు సక్రమంగా చేయాలన్నారు.10రోజులు ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేకంగా మానిటర్ చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహార లోపం ఉన్నవారిని గుర్తించి పిడియాట్రిషన్ ద్వారా వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో ఐఆర్‌సిఎస్,ఐఎంఏ సహకారంతో తీసుకోవాలని సూచించారు.0-18 ఏళ్ల వయసు గత ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి మెడికల్ క్యాంపులకు తీసుకువెళ్లి సర్టిఫికెట్లు జారీ అయ్యేవిధంగా చూడాలని,ఆధార్ లేనివారిని ఆధార్‌కార్డు ఇప్పించాలని కలెక్టర్ అన్నారు.వైయస్ఆర్ కంటి వెలుగు పథకంలో ఆత్మకూరు,కావలి డివిజన్లో కంటి ఆపరేషన్లు మెరుగుపడాలన్నారు.అందరికీ కళ్ళజోళ్ళు అందే విధంగా చూడాలన్నారు.సమావేశంలో డిసిహెచ్ఎస్ రమేష్‌నాయక్,ఐసీడీఎస్ పీడీ సౌజన్య,డిఈఓ గంగాభవాని,సమగ్ర శిక్షణ పిడి ఉషారాణి,అంధనివారణ సొసైటి డాక్టర్ శార్వాణి,జిల్లా టిబి కంట్రోల్ అధికారి వెంకటప్రసాద్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సెలీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనోత్సవంలో ఆత్మారామస్వామి



**సంగం మే 30 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవాహనోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు.అలాగే ఉదయం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా దొడ్ల వారి కుటుంబం వ్యవహారించారు.కార్యక్రమం నిర్వహించు దాతలు మద్దిశెట్టి వెంకటరమణయ్య, జగన్నాధం ఏడుకొండలు, సూరా వెంకటేశ్వర్లు, వేదగిరి భరత్‌కుమార్, పొట్టేపాళెం ప్రసాద్, పాటూరు బుజ్జయ్య, భీమతాటి రాము, పగడాల హరి వ్యవహారించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా అకర్షణగా నిలిచింది.పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మే 30 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గృహాలు మరింత వేగవంతం కావాలని డీఎల్‌డీవో వసుమతి అన్నారు. కోవూరు మండలం పాటూరు , గుమ్మలదిబ్బ జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## యంగ్ ఇండియన్ అచీవర్‌గా ధనూష్



**కలిగిరి, మే30, ప్రభాతవార్త;**కలిగిరి మండలం పెద్దపాడుకు చెందిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు కుమారుడు బొల్లినేని ధనుష్ అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ అచీవర్‌గా ఇండో ఆఫ్రికా ట్రేడన కౌన్సిల్ చైర్మన్ బొల్లినేని ధనుష్ కు అంతర్జాతీయ అత్యున్నత పురస్కారం దక్కింది. ప్రముఖ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ దిన పత్రిక లోక్‌మత్ దుబాయిలో అంతర్జాతీయస్తాయిలో ఇంటర్నేషనల్‌ట్రేడ్‌కాటగిరిలో అవార్డులు ప్రదానం చేయగా ఆఅవార్డుకు ధనుష్ ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ధనుష్‌కు ఉదయగిరి నియోజకవర్గంలోని బొల్లినేని అబిమానులు , యువకులు ఆనందంవ్యకర్తం చేయడమే కాక ధనుష్ ఒక డైనమిక్ హీరోఅంటూ కొని యాడారు. ఈ అవార్డు పట్ల సొంత గ్రామంలో హర్షాతిరేకాలు వెలుబుచ్చారు.

## వైసిపి పాలనకు 4ఏళ్లు పూర్తి



**నెల్లూరు సిటీ,మే30,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా సీఎంకి అభినందనలున తెలుపుతూ నెల్లూరు నగరంలోని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి నివాసంలో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి సంబరాలు నిర్వహించారు.రూరల్ నియోజకవర్గంలో పలువురు కార్పొరేటర్లు ముఖ్యనేతలు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.ఈ సందర్భంగా కొండ్రెడ్డి రంగారెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి పేదప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గం తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.ఈ సందర్భంగా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మెయిళ్ల గౌరి,హరిబాబు,బి.శ్రీనివాస్‌యాదవ్,ఏసునాయుడు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్‌రెడ్డి,కార్పొరేటర్లు ప్రసాద్,విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి,కోఆప్షన్ సభ్యులు మల్లికార్జు,సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పోటీగా మహిళల స్లో బైక్ రేసింగ్ పోటీలు




**నెల్లూరు,మే30 ప్రభాతవార్త-విద్య** అర్బన్ ఆర్యవైశ్య మహిళా విభాగం, సరయు హీరో షోరూం ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని విఆర్‌సిగ్రౌండ్స్ లో నిర్వహించిన మహిళల స్లోబైక్ రేసింగ్-2023 పోటీలు పోటా పోటీగా సాగాయి. ఈ పోటీల్లో ముఖ్యఅతిధులుగా ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర అద్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పాల్గొని పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ముక్కాల మాట్లాడుతు నగరంలో మహిళలకు స్లోబైక్ రేసింగ్ ను నిర్వహించటం అభినందనీయమన్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు ఇటువంటి బైక్‌రేసింగ్‌లు ఆటవిడుపు లాంటివన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో ముందుడి రాణించాలని ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆర్బన్ ఆర్యవైశ్యసంఘం మహిళా విభాగం అధ్యక్ష్య,కార్యదర్శులు గుండ్లపల్లి పద్మప్రియ, వాయుగుండ్ల సుప్రియ, సరయుహీరో అదినేతలు రాజ్‌కుమార్, దిలీప్‌లు ఆదర్శప్రాయులన్నారు. క్రీడల్లో గెలపోటములు సాధారణమని , ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలని కోరారు. అనంతరం ఆర్బన్ ఆర్యవైశ్యసంఘం మహిళా విభాగం అధ్యక్ష్య,కార్యదర్శులు గుండ్లపల్లి పద్మప్రియ, వాయుగుండ్ల సుప్రియ, కోశాధికారి చిన్నిపద్మలు మాట్లాడుతు ఈ పోటీలను నిర్వహించేదుకు సహకరించిన సరయు హీరో కు ధన్యవాదాలు తెలిపారు. పోటీలు విజయవంతానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిజయేశారు. సరయు హీరో షోరూం అధినేతలు అప్పల రాజ్‌కుమార్, దిలీప్ లు మాట్లాడుతు మహిళల కోసం తమ హీరో షోరూంలో ప్రత్యేక ఆపర్లు ఉన్నాయన్నారు. మహిళలకు కాసింత ఆటవిడుపును అందించేదుకు ఈ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. గతంలోకూడా తాము అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. నగరంలో ఈ పోటీలు విజయవంతం కావటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి విజేతలుగా నిలిచిన వారికి ప్రదమ బహుమతిగా ఫ్రిడ్జ్, ద్వితీయబహుమతిగా ఎల్‌సిడి టివీ, తృతీయ బహుమతిగా వాషింగ్ మెషిన్‌ను అందజేశారు. మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అర్బన్ అర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు పేర్ల సీతారామారావు, బైసాని జ్యోతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## యంపిడిఓపై చర్యలు తీసుకోవాలని ధర్నా



**కలిగిరి, మే30, ప్రభాతవార్త;** కలిగిరి మండల యంపిడిఓ ,ఏపిఓ సర్పంచిల అధికారాలను హరిస్తున్నారని వారిని వెంటనే సస్పెండ్ చేయాలంటూ మంగళవారం యంపిడిఓ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు.ఈసందర్భంగా యంపిడిఓ కార్యాలయం ముందు కూర్చొని ప్లే కార్డులు చేతబూని సుమారు 2గంటలసేపు దర్నా నిర్వహించారు. సర్పంచిలు మాట్లాడుతూ అధికారపార్టీకి తొత్తులుగా మారిన అధికారులు తెలుగుదేవం పార్టీ నాయకులంటూ కొందరు సర్పంచిలను అన్యాయం చేస్తున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందిన సర్పంచిల గ్రామాలో అభివృద్ధి పనులు జరగనీయకుంగా అదికారులు అడ్డుకుంటున్నారన్నారు.( యంపిడిఓ కళాదరరావు మాట్లాడుతూ తాము ఉన్నతాదికారులు చెప్పిన విదంగానే ముందుకు పోతామని ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగనీయడంలేదన్నారు. ఈకార్యక్రమంలో యస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి,రావులకొల్లు సర్పంచి వెంగపనాయుడు, మండల టిడిపి అద్యక్షులుబిజ్జం క్రిష్ణారెడ్డి,చీమల తాతయ్య,కల్లూరి చంద్రమౌళి,బొగ్గవరపు వేణు,చాగంటి జైరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మీపురంలో సంప్రదాయబద్దంగా పోలేరమ్మకు పొంగళ్లు



**బిట్రగుంట, మే 30 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో సంప్రదాయబద్దంగా పోలేరమ్మకు పొంగళ్లు నివేదించి భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు మోటరైజ్డ్ ద్విచక్ర వాహనాలు పంపిణీ



**నెల్లూరు అర్బన్,మే30,ప్రభాతవార్త** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 18మంది వికలాంగులకు 18లక్షలు విలువచేసే మోటారైజ్ట్ త్రిచక్ర వాహనాలు జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్‌తో కలిసి మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ వికలాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి,వారికి దైనందిక జీవితంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా ఉండేందుకు అందిస్తుందని,సీఎం నాలుగేళ్ల పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.వికలాంగులకు సంబంధించి ఎక్కడా వివక్ష లేకుండా 3000రూ ఫించన్ అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అందరూ తమ రోజూవారీ కార్యక్రమాలను సులభతరంగా చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాద్,విభిన్న ప్రతిభావంతులశాఖ ఏడి అక్బర్‌అలీ,జడ్పీ సీఈవో చిరంజీవి,డిపిఓ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## మెదడుకు మేదస్సు చదరంగంలోనే





**కోవూరు, మే 30 ప్రభాతవార్త :** భారతదేశపు ప్రాచీన క్రీడ అయిన చదరంగం వలన మెదడు మరింత పదును అవుతుందని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల అన్నారు. కోవూరులోని శ్రీ చైతన్య ఆంగ్ల మాద్యమ పాఠశాలలో మంగళవారం రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి ఇటువంటి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రమ శిక్షణతో రాణించినప్పుడే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చన్నారు. అదేవిధంగా చెస్ అనేది భారతదేశానికి సంబంధించిన ప్రాచీన క్రీడ అన్నారు. ఈ క్రీడ శారీరక శ్రమతో పాటు మెదడుకు పదును పెట్టే ఆట అన్నారు. అన్ని క్రీడలకు పుట్టినిల్లు నెల్లూరు అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అనంతరం టాప్ సీడ్ వాకాటి పృద్వీ కుమార్ మొదటి ఎత్తు వేసి చదరంగం పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల మందికి పైగా క్రీడాకారుడు పాల్గొన్నారు. ఈ పోటీలకు చీఫ్ ఆర్బిటర్‌గా ఇంటర్నేషనల్ ఆర్బిటర్ జీవీ కుమార్ వ్యవహరించారు. ఈ పోటీలు 31వ తేదితో ముగుస్తాయని, గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహన బహుమతులను అందించడం జరుగుతుందని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి. మస్తాన్‌బాబు తెలిపారు.

## దుకాణాల వద్ద తడి,పొడి చెత్త బిన్స్ తప్పక ఉంచాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త** క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టుడోర్ చెత్త సేకరణ తడి,పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని,ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లను నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ వికాస్‌మర్మత్ సూచించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ఆత్మకూరు బస్టాండ్,అర్బన్ సినిమాహాల్ పరిసరాలు,పాతమున్సిపల్ కార్యాలయ ప్రాంతం,పరమేశ్వరి నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ మంగళవారం ఉదయం 6:30గంటలకు పర్యవేక్షించారు.డ్రైన్ కాలువలు క్రమం తప్పకుండా పూడికతీతలు చేపట్టాలని,వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.అనంతరం షాపుల నిర్వహకులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడాతూ ప్రతి దుకాణం బయట తడి,పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్‌బిన్‌లను ఖచ్చితంగా ఉంచాలని హెచ్చరించారు.డస్ట్‌బిన్‌లను వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పింపి షాపు ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పరిసరాలు శుభ్రంగా ఉంచనివారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.చెత్త వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో డ్రైను కాలువల్లో చెత్తను వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి,సూపర్వైజర్లు,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పొదలకూరు రోడ్డు 33/1 నేతాజీనగర్ సచివాలయాన్ని నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలోని ఇన్స్పెక్షన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్,స్పందన రిజిస్టర్‌తో పాటు నోటీస్ బోర్డు, ప్రభుత్వ పథకాల ప్రచార పత్రాలను స్థానిక కార్పొరేటర్ మంజులతో కలిసి పరిశీలించారు.వివిధ సంక్షేమ పథకాల అమలు రికార్డులను సచివాలయంలో డిపార్టుమెంట్ వారీగా చూశారు.స్థానిక ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులను మేయర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలో విచారించి నూతనంగా అర్హులైన వారికి పెన్షన్లు,కుటుంబాలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సూచించారు. స్పందన వేదిక ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని,పరిష్కరించలేని సమస్యలను నగరపాలక సంస్థలోని తమ దృష్టి కి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత చర్యలు తీసుకుంటామని మేయర్ తెలియజేశారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకునివచ్చి పరిష్కారం పొ ందాల ని మేయర్ సూచించారు. నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శర్మద,నాయకులు,సచివాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## వింజమూరులో గాలి వాన





**వింజమూరు ,మే30ప్రభాతవార్త:** వింజమూరులో మంగళవారం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై జోరు వర్షం, ఈదురు గాలులు వీయడంతో చెట్లు కొమ్మలు విరిగి , విద్యుత్ స్థంభాలు కూలిపోయాయి. దాంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత నాలుగైదురోజులుగాఎండ వేడిమి తీవ్రంగా ఉండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎండలకు తట్టుకోలేక చిన్నారులు సైతం నీరసించి పోయారు. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ఎంపిడిఓకార్యాలయంలోని విద్యుత్ స్థంభం చెట్టుపై పడడంతో చెట్టు నేలకొరిగింది. కార్యాలయం బయట ఉన్న మరో విద్యుత్ స్థంభం కూడా రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. బిసి కాలనీలోని చెరువుకు సమీపంలోని ప్రహరీగోడ పై విద్యుత్ స్థంభం పడిపోయింది. ఎక్కడక్కడ విద్యుత్ స్థంభాలు పడిపోవడంతో ట్రాన్స్ ఎఇ శ్రీనివాసులు తన సిబ్బందితో ఆయా సంఘటనా స్థలాలకు చేరుకొని వర్షంలోనే విరిగిన విద్యుత్ స్థంభాల స్థానంలో నూతన స్థంభాలను వేయించి విద్యుత్ పునరుద్ధరించారు.

### అకాల వర్షంతో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు



**కలువాయి మే 30 ప్రభాతవార్త** కలువాయి మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షంతో కొంత మేర వేసవి తాపానికి ఉపశమనం కల్పించింది. వెరుబొట్ల పల్లి గ్రామంలో కురిసన వర్షం ఈదురు గాలులలతో ఎస్‌సి,బిసి,కాలనీలలో నాలుగు స్తంభాలకు పైగా విరిగి కింద పడ్డాయి. మండలంలో మధ్యహ్నం నుండి విద్యుత్ సరఫరాకి తీవ్ర అంతరాయం కలిగింది. ఇంచార్జి ఏఇ యశ్వంత్ ఆద్వర్యంలో విద్యుత్ సిబ్బంది వేగవంతంగా మరమ్మత్తులు నిర్వహించారు. మండల ఉపాధ్యాక్షులు పంగా పెంచలనరసారెడ్డి గ్రామంలో గాలులకు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించారు.

### ఈదురు గాలులతో వర్షం

**బిట్రగుంట, మే 30 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడుకున్న వర్షం కురిసింది. దీంతో



విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గాలులకు పలు చోట్ల విద్యుత్ లైన్లు దెబ్బతినడంతో సరఫరాలో అంతరాయం కలిగినట్లు సిబ్బంది తెలిపారు.

### కాస్త ఉపశమనం

**జలదంకి,మే30,ప్రభాతవార్త:**రోహిణి కార్తెలో ఇరగదీసిన ఎండలకు తల్లడిల్లిన జనం మంగళవారం మద్యాహ్న సమయంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి సేదదీరారు. వాతావరణంలో ఒక్కసారిగ మార్పులు చోటుచేసుకొని కారుమబ్బులు కమ్మాయి. ఈదురుగాలులుతో కూడిన జల్లులు మొదలయ్యాయి.గంటపాడు తెలికపాటి వర్షం కురిసి వాతావరణం చల్లబడింది.సాయంత్రం వరకు ఎండ అనేది లేకపోవడంతో జనం హమ్మయ్యా అంటు ఊపిరిపీల్చుకున్నారు.ఇటీవల ఎండవేడిమి, ఉక్కపోతకు పల్లె ప్రజలు తల్లడిల్లిపోయారు. బయటకువస్తే భగ,భగలు అన్నట్లుండి ఓరినాయనో ఇదెక్కడి ఎండ అంటు ప్రజలు భయకంపితులయ్యారు.చెట్లు చామలకిందకు పరుగులు తీయడం నిత్యకృత్యమైంది.ఈఎండలను ఎలాతట్టుకోవాలి,వాతావరణం ఎపుడు చల్లబడుతుందని దిక్కులు చూసేవారు. రైతులు,కూలీలు పొలం పనుల కుసైతం ఎలావెళ్ళాలి అంటు నిట్టూర్చేవారు.

## బాధితుడికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ



**కావలి రూరల్, మే 30 ప్రభాతవార్త** కావలి పట్టణం ఆంధ్రాబ్యాంక్ మిద్దెపైన వున్న అభినవ్ గ్రాండ్ మినీ ఫంక్షన్ హాలు నిర్వాహకులు పొన్నూరు చంచయ్య పుట్టిన రోజు సందర్భంగా వారి కుమారుడు పొన్నూరు వెంకట హరీష్ మంగళవారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పెంకుల ఫ్యాక్టరీ చెరువుకట్ట గిరిజన సంఘంలో వంద మందికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని జంగాల కాలనీలో గత కొన్ని నెలలుగా పక్ష వాతం కారణంగా మంచానికే పరిమితమై ఎటువంటి జీవనాధారం లేని మేళంగి జర్మియా కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యం.వి.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ దాత పొన్నూరు వెంకట ప్రసాద్ తన తండ్రి పుట్టిన రోజు సందర్భంగా 100 మందికి ఆకలి తీర్చడమే కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం సంతోషంగా వుందన్నారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం సువర్ణ, సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు, వాలంటీర్లు అర్షియా, రేష్మ, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## చెంచంగారి వెంకటేశ్వర్లను పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, మే 30 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెంచంగారి శ్రీనివాసులు చిన్న కుమారుడు చెంచంగారి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చెన్నైలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను తండ్రి చెంచంగారి శ్రీనివాసులు నుండి అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు వాయిల శ్రీనుబాబు, వాయిల శ్రీనివాసులు, కె.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి తెలుగుదేశం పార్టీ పాలనలోనే



**కోవూరు, మే 30 ప్రభాతవార్త :** రాజమండ్రిలో జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు చంద్రబాబునాయుడు మహిళాభివృద్ధికి ప్రకటించిన పలు పథకాలు మహిళల్లో హర్షాతిరేకలు వ్యక్తమ వుతున్నాయని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళాధ్యక్షురాలు జూగుంట స్నేహ తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో మంగళవారం చంద్రబాబు నా యుడు, ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు మానిఫెస్టోలో మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, విద్యార్థులకు సంవత్సరానికి 15 వేలు, 18 నుంచి 59 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 చొప్పున ప్రకటించి మహిళల మనస్సుల్లో నిలిచిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ,చంద్రబాబు నాయుడిని గెలిపించాలని ఇప్పటికే మహిళలు నిర్ణయించుకున్నారన్నారు. అదేవిధంగా కోవూరు ఎన్నికల్లో పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలరవి, ప్రసాద్, టవికుమార్, పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారు.

## చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు



కోవూరు, మే 30 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలిగా తనపై నమ్మకం ఉంచి నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మహిళా అధ్యక్షురాలు స్నేహలత అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో తాను బుచ్చి సర్పంచ్‌గా గెలిచినప్పుడు అప్పటి శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సహకారంతో ఊహించని విధంగా బుచ్చిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు తనకు జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు, సన్మానాలు రావడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమ కేవలం తెలుగుదేశం పార్టీలోనే అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, సుధా, నేతలు బాల రవి, టవికుమార్, ప్రసాద్, ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, మే 30 ప్రభాతవార్త : కోవూ రులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వా మి దేవస్థానంలో స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో నాగవల్లి పత్రాలతో త్రప్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనం తరం స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను సాంప్ర దాయ బ ద్ధంగా కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆల యాన్ని విద్యుత్ దీపాలతో అలంక రిం చారు. రుత్వికులు సుబ్బయ్య, స్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్ స్వామిలు ఉన్నారు.

## గండిపాళెం పిహెచ్‌సికి వైద్య పరికరాలు వితరణ



ఉదయగిరి మే 30 ప్రభాతవార్త ఉదయగిరి మండలం గండిపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి దాతృత్వంతో ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి వెంకటప్రసాద్ సహ కారంతో సుమారు 5 లక్షల విలువ కలిగిన మెడికల్ సామాగ్రి అందజేశారు .వీటిలో నీటి శుద్ధి పరికరం, బేబివా ర్మర్,స్టెక్చర్, కాన్పు టేబుల్, ఫ్రిజ్ తది తరాలు ఉన్నాయి.ఈ సందర్బంగా వైద్యాధికారులు డాక్టర్ శివకల్పన,డాక్టర్ వినీతా,జిల్లా ఇన్‌చార్జి వైద్య ఆరోగ్యశాఖాధికారికి ధన్యవాదాలు తెలిపారు.

## వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం



**నెల్లూరు సిటీ,మే30 ,ప్రభాతవార్త** నెల్లూరు నగర 47వ డివిజన్లో ఉత్తమ వాలంటరీలకు కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ అవార్డులను అందజేశారు.47వ డివిజన్ సచివాలయాల పరిధిలో మెరుగైన సేవలను అందించిన వాలంటీర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకే అందించాలని ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.గడపగడపకి మన ప్రభుత్వం లోలబ్ధిదారులు వాలంటీర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.వాలంటీర్ల సేవల అభినందనీయమని రామకృష్ణ అన్నారు. స్థానిక నేతలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి తొత్తుగా స్పీకర్



**నెల్లూరు మే 30, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యాంగబద్ధంగా ఒక శాసనసభా స్పీకర్‌గా ఎన్నుకోబడి, ఉన్నతమైన పదవిలో ఉంటూ, అధికారపార్టీతోపాటు ప్రతిపక్ష నేతలను కలుపుకునిపోతూ ప్రజల అభ్యున్నతికి పాటుపడాల్సింది పోయి, ప్రతిపక్షనేత చంద్రబాబును ఉద్దేశించి నీకు బ్లాక్ కమాండోస్ లేకపోతే ఖతం అయిపోతావని అనడం సిగ్గుచేటని స్పీకర్ తమ్మినేని.సీతారాంపై తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్, చెముకుల.చైతన్యలు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబిర్‌ఖాన్, చైతన్యలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు భిక్షతో రాజకీయరంగ ప్రవేశం చేసిన తమ్మినేనికి కనీసం ఉన్నతమైన పదవిలో ఉండి ఆ పదవి హుందాతనాన్ని కూడా కాపాడులేని చేతకాని దద్దమ్మలాగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముకునే వారి భాష కూడా మర్యాదగా ఉంటుందని, నువ్వు శాసనసభ స్పీకర్‌గా ఉండి అంతకంటే హీనాతిహీనంగా మాట్లాడుతున్నావని మండిపడ్డారు. ఇకనైనా నీ పద్ధతి మార్చుకుని ఆ ఉన్నతమైన స్థానాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, లేనిపక్షంలో టీడీపీ కుటుంబసభ్యుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి చేతకాని కాకాణి.గోవర్ధన్‌రెడ్డి జగన్ ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98శాతం నెరవేర్చాడని అంటున్నావని, ప్రత్యేకహోదా, మహిళలకు 45ఏళ్ళకే పించను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రుణాలు, సిపిఎస్ రద్దు, పోలవరం పూర్తి, యువతకు ఉద్యోగాలు, టిడ్కో ఇళ్ళు, మైనార్టీ లోను విదేశీ విద్య అన్ని ఈ నాలుగేళ్ళలో ఎంతమందికి ఇచ్చారో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు శంకుస్థాపనకే పరిమితం అయ్యాడన్నావు, గత ప్రభుత్వంలో చంద్రబాబు పూర్తి చేసినవాటిని మీరు శిలాఫలకాలు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో నెల్లూరు నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, మినరల్ వాటర్‌లకి రూ.11వేల కోట్లతో అభివృద్ధి చేసిందని వారు గుర్తుచేశారు. పూర్తి కావాల్సిన మిగతా పనులను మాజీ నోటి దూల మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ మూర్ఖత్వం వల్ల ఆపనులు పూర్తిగా ఆగిపోయాయని నీకు తెలియదా కాకాణిని అని ప్రశ్నించారు. ఇకనైనా చంద్రబాబు మీద అవాకులు చవాకులు పేలకుండా ఉండాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఒక్కఛాన్స్‌తో రాష్ట్రం విధ్వంసం



**నెల్లూరు మే 30, ప్రభాతవార్త-వైద్యం** జగన్ ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసి లక్షాది కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు విమర్శించాడు. మంగళవారం నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో ఉన్న ధర్మవరం కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన ఈరోజునాడే ప్రజావేదికను కూల్చేశాడని ఆరోపించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఏపీ అధోగతి పాలైం దన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మోసపూరిత హామీలను జగన్ తుంగలో తొక్కాడని ధర్మవరం మండిపడ్డారు. ప్రభుత్వరంగ సంస్థలు గడచిన నాలుగేళ్ళలో నిర్వీర్యం అయ్యిపోయాయన్నారు. పోలీసులు, సిఐడిలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్షనేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడన్నారు. జగన్ పరి పాలనతో నేడు రాష్ట్రం రూ.12లక్షల కోట్లు అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మహానాడులో చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో వైసీపీ నాయకులకు వెన్నులో వణుకుపుట్టిందని, దీనిని దృష్టిలో ఉంచుకునే త్వరలో జగన్ ఆయన బృందంతో సమావేశం ఏర్పాటు చేసు కున్నాడన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రాని మార్చేశాడని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజ మహేంద్రవరంలో మహానాడు ఒక సంచలనమని, 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టీడీపీ హామీల వరాల జల్లులు కురిపించిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారని ఆయన అన్నారు.

## ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు



**సైదాపురం మే 30 ప్రభాతవార్త** ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగలకు భవిష్యత్తు ఉంటుందని ఎంపిఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మంగలపూరి సురేష్ మాదిగ తెలిపారు. 50 రోజులు గోటు విలేజి కార్యక్రమంలో భాగంగా సైదాపురంలోని మాదిగలు ఉన్న గ్రామాలలో తిరిగి కమీటి నిర్మాణంపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర భ్ంగా సురేష్ మాట్లాడుతు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.బిజెపి ప్రభుత్వం రాబోయే పార్లమెంట్ సమావేశాలలో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందని దాని కోసం యువ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గత 29 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణా మాదిగ నాయకత్వాన్ని అందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్‌నాయకులు గంగాదర్,నరసింహ, వెంకటేష్,రమణయ్య,వెంకటరమణ,సూర్య,బాలకృష్ణ, రవి, ప్రసన్న,మస్తాన్,శేషు,రాఘవులు,చిరంజీవి, బాస్కర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాలుగు సంవత్సరాలు- రాష్టానికి నాలుగు స్తంబాలు



ఉదయగిరి మే 30 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలో ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో ఉదయగిరి నియోజకర్గ పరిశీలకు మెట్టుకూరు దనుంజయరెడ్డి వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా భారీకేకును కట్ చేశారు నాయకులు, అభిమానుల మద్య కోలహలంగా ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుత వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు రాష్ట్రానికి నాలుగు స్తంబాల వంటివని ఆయన అభివర్ణించారు. జగన్ ప్రభుత్వం మీద చంద్రబాబునాయుడు చేస్తున్న వ్యాఖ్యలు సరికావని అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి చంద్రబాబునాయుడు మాట్లాడుతు ఉచిత సంక్షేమపథకాలు అందిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో శ్రీలంకలాగా మారుతుందని వ్యాఖ్యానించిన ఆయన మహానాడులో జరిగిన సభలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చి అవే పథకాలను తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు.90 శాతం పేదలు ఉండే ఈ రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాల వలన ప్రతి ఒక్కరు ఆర్దికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు.ఇలాంటి మంచి పథకాలు సుబిక్షింగా ఉంటే చంద్రబాబునాయుడు మాత్రం ఓర్వలేక అధికారాన్ని ఏలాగైనా దక్కించుకోవాలనే దురుద్దేశంతో నోటికొచ్చినట్లు ఏదేదో మాట్లాడుతన్నారని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పథకాల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీలంకగా మారితే అదే పథకాలను చంద్రబాబునాయుడు ఇష్టాను అనడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సింగపూర్ అవుతుందా అని ఆయన ఎద్దెవ చేశారు.తాను ఆత మకూరు,వెంకటగిరి నియోజకవర్గాలలో పనిచేసిన అనుభవం వలనపట్ల ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం గురించి పూర్తి అవగాహన ఉందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలోని కొంతమంది వ్యతిరేఖంగా ఉన్నారని ప్రతి పక్షాలు పనిగట్టుకొని కల్పిత మాటాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి నా యకులు,కార్యకర్తలు అందరు కలిసి కట్టుగానే ఉన్నారని ఆయన నిర్వహించిన సమావేశాలకు అందరు కలిసి కట్టుగా వచ్చారని అక్కడక్కడ లోటుపాట్లు ఉంటే త్వరలో అన్ని సర్దుకుంటాయని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకుడుగా వచ్చిన తరువాత తాను చేపట్టిన ఎనో న కార్యక్రమాల ద్వారా కార్యకర్తలందరు కలిసి కట్టుగా ఉన్నారని వైసిపి ఓటు బ్యాంకు జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకం ఎక్కడ చెక్కు చెదరలేదని తెలిపారు.29 వ తేదిన జరిగిన బైకు ర్యాలీలో చిన్న అపశృతి వలన ఇద్దరికి గాయాలు అవడం తెలుసుకున్న దనుంజయరెడ్డి తన ఎంసి పౌండేషన్ ద్వారా వారికి ఆర్దిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో వరికుం టపాడు,దుత్తలూరు,వింజమూరు,సీతారామపురం, వైసిపి నాయకులు,కార్యకర్తలు ,బాలగురావారెడ్డి,పిసి అల్లూరురాజు, వెంకటేశ్వర్లురరెడ్డి,శ్రీనివాసులురెడ్డి,గొల్లపల్లి తిరుపతి,వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి



వింజమూరు,మే30ప్రభాతవార్త: వింజమూరు మండలం గుండెమడకలలో మంగళవారం పిడుగుపడి గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన ఏలేశం రమణారెడ్డి తన పశువులను కొట్టంలో కట్టేసి ఉండగా మంగళవారం కురిసిన అకాల వర్షానికి పిడుగుపడి సుమారు 85వేల రూపాయల విలువ చేసే గేదె మృతిచెందిందని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి మీదే తాను జీవనం సాగిస్తున్నానని గేదె మృతి చెందడంతో జీవనోపాధికి ఇబ్బంది వాటిల్లిందన్నారు.

## కాలేరిగుంట గిరిజన కాలనీలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

కావలి, మే 30 ప్రభాతవార్త కావలి పట్టణం కాలేరిగుంట గిరిజన కాలనీలో పేదలకు మంగళవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, కలాం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయసు నుంచే సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం ఎంతైనా అభినందనీయమన్నారు. కలాం ట్రస్ట్ నేటికి 552వ అన్నదాన కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మాట్లాడుతూ కాలేరిగుంట కాలనీలో పేదవాళ్లకు కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. వర్షం వచ్చినా, ఎండ విపరీతంగా వున్నా తలదాచుకోవడానికి నివాసాలు లేని వారు వున్నారన్నారు. ఇటువంటి వారికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కలాం ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

**డాక్యుమెంటు పోయినది**

నెల్లూరు, కరెంటు ఆఫీసు సెంటర్‌కు చెందిన **తుమ్మల పెంచల లక్ష్మమ్మ** కు చెందిన నెంబరు 271/1988 గల ఒరిజినల్ డాక్యుమెంట్ నెల్లూరు, కరెంటు ఆఫీస్ సెంటర్ నందు జిరాక్స్ తీసుకుంటుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

**సెల్ : 9885151524**

## పిల్లలకు బర్త్ సర్టిఫికేట్‌తో ఆధార్



**కావలి, మే 30 ప్రభాతవార్త** 0-5 సంవత్సరాల వయసు కలిగిన ఆధార్ లేని పిల్లలకు బర్త్ సర్టిఫికేట్‌తో ఆధార్‌ని తీయించడం జరుగుతుందని కావలి ఎసిడిపిఓ టి.శారద తెలిపారు. కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. మంగళ, బుధ రెండు రోజుల పాటు ఆధార్ లేని 0-5 పిల్లలకు బర్త్ సర్టిఫికేట్‌తో ఆధార్ తీయించడం జరుగుతుందని తెలిపారు. ఒరిజనల్ చైల్డ్ బర్త్ సర్టిఫికేట్, బిడ్డ తల్లిదండ్రుల ఒరిజనల్ ఆధార్‌కార్డుతో ఈ క్యాంప్‌కు రావాలని ఆమె తెలిపారు.

## ఆత్మకూరులో చంద్రబాబుకు పాలాభిషేకం



**ఆత్మకూరు,మే30ప్రభాతవార్త:** మహానాడులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు తమ ప్రభు త్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలో మహిళలకు పలు వరాలు ప్రకటించిన సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని తెలుగు మహిళల ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆత్మకూరు టిడిపి పట్టణ అ ధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పార్టీ మహిళానేతలు సునీతమ్మ, రమణమ్మ, పద్మజ హాజరయ్యారు. ఈసంద ర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ మహానాడులో చంరదబాబు నాయుడు వరాల జల్లు కురిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలోనే మహి ళలకు అధికప్రాధాన్యత , గౌరవం లభించిందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు .

## విశిష్టసేవలందించినందుకు ప్రతిభా పురస్కారాలు



**వింజమూరు,మే30ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాల్లో చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందించినందుకు ప్రభుత్వం గౌరవంగా వాలంటీర్లకు ప్రతిభా పురస్కారాలను ప్రకటించింది. వింజ మూరు ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో మంగళవారం వింజమూరు -5 సచివాలయంలో వాలం టీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ ఛైర్మెన్ జూపల్లి రాజారావ్, సచివాలయ కన్వీనర్లు భోజనపుగోపి, షేక్ జిలానీలు హాజరయ్యారు .ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలను ఇంటింటికి అందించే దిశగా పని చేస్తున్నారన్నారు. ప్రతి వాలంటీర్ తన విధులను తెలుసుకొని సేవా భావంతో రెట్టింపు ఉత్సాహంతో తమకు కేటాయించిన గృహాలప్రజలకు మరింత మెరుగైన , నాణ్యమైన సేవలందించాలన్నారు. మండలంలో 5 మందికి సేవారత్న, 180మందికి సేవా మిత్ర పురస్కారాలు అందజేశారు. అనంతరం వాలంటీర్లను సర్పంచ్, ఎంపిడిఒ, సచివాలయ కార్యదర్శులు, సొసైటీ ఛైర్మెన్, ఇతర నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శీనయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ నారాయణ, సచివాలయ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ్ల ఆలయంలో మెట్టుకూరు ప్రత్యేక పూజలు



**వింజమూరు,మే30ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి మంగళవారం మండలంలోని నల్లగొండ్ల గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పరంకుశం సత్యనారాయణాచార్యులు మెట్టుకూరుకు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరు నూతన ఎస్‌ఐగా కోటిరెడ్డి



**వింజమూరు,మే30ప్రభాతవార్త:** వింజమూరు మండలం నూతన సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా సి.హెచ్.కోటిరెడ్డి నియమితులయ్యారు. జిల్లా ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి నెల్లూరులో చేపట్టిన ఎస్‌ఐల బదిలీల సందర్భంగా నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కోటిరెడ్డిని వింజమూరు ఎస్‌ఐగా నియమించారు. ఇప్పటి వరకు వింజమూరు ఎస్‌ఐగా ఉన్న రంగనాథ్‌గౌడ్ రాపూరు ఎస్‌ఐగా బదిలీ అయ్యారు. రంగనాథ్‌గౌడ్ ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టినపట్టి నుండి ప్రతి గ్రామంలో జరిగిన శ్రీరామ నవమి , గ్రామోత్సవాల్లో శాంతిభద్రతలను పటిష్టంగా, సమర్థవంతంగా నిర్వహించారు. 10వ తరగతి పరిక్షల సందర్భంగా ప్రస్తుత వేసవిలో ఇబ్బందిపాలైన విద్యార్థులను తన సొంత వాహనంలో తరలించి వైద్యసేవలందించారు.

## వింజమూరులో మేకపాటి వర్గీయుల సంబరాలు



వింజమూరు ,మే30ప్రభాతవార్త: వింజమూరు బంగ్లాసెంటర్‌లోని నాలుగురోడ్లకూడలిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వింజమూరు వైసిపి నాయకులు, మేకపాటి వర్గీయులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్‌గా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడం పట్ల మేకపాటి అభిమాన నాయకులు, కార్యకర్తలు బంగ్లాసెంటర్‌లో భారీ కేక్‌ను కట్‌చేసి బాణాసంచా పేల్చారు. ఈసందర్భంగా మండల మాజీ కన్వీనర్, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ తాజా, మాజీ కన్వీనర్లు జూపల్లిరాజారావ్, మద్దూరు చిన్నికృష్ణారెడ్డిలు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనను నమ్మిన వ్యక్తులను ఎన్నటికీ దూరం చేసుకోడని అందుకు నిదర్శనం ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్‌గామాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి సూచించిన తన సోదరుడికే కేటాయించడమే. అనంతరం మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి, ఆయన కుమారుడు, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు సిఎం సమావేశమయ్యారు. ఈసమావేశంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డికే పార్టీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. గత రెండురోజులుగా ఆశావహులు పోటాపోటీగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టినప్పటికీ మేకపాటి కుటుంబానికే ప్రాధాన్యతనివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, భోజనపు గోపి, నల్లగొండ్ల రాయుడు, పల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ విద్యార్థులచే కమ్యూనిటీ ప్రాజెక్టులపై అవగాహన



**బిట్రగుంట, మే 30 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న బిటెక్ విద్యార్థిని, విద్యార్థులు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులలో అత్యంత ప్రతిభ కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఎఐడిఎస్ విద్యార్థిని, విద్యార్థులు గ్రామాలకు వెళ్లి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల కింద ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. అందులో ఆర్గానిక్ పార్కు, ప్లాంట్ డిసీజర్స్ మీద వ్యవసాయదారులకు, స్కూలు విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ రైట్స్ బాధ్యతలపైన వయోజన విద్య,డ్రగ్స్ తదితర అంశాలపై ఈ ప్రాజెక్టులు చేపట్టిన వారిని మంగళవారం కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి, ఏవో రమణారెడ్డి, ఎఐడిఎస్ హెచ్‌వోడి ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## విశ్వనాథరావుపేట సచివాలయం తనిఖీ



**బిట్రగుంట, మే 30 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట బిట్ 1 సచివాలయాన్ని ఎంపిడివో సి.హెచ్.శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. సచివాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి ఆమె హాజరై స్పందన తీరుతెన్నుల్ని పరిశీలించారు. పలు రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

## మేనిఫెస్టో పూర్తిగా అమలు చేసిన ఘనత వైసీపీదే



**కోవూరు, మే 30 ప్రభాతవార్త :** గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్ల పూర్తయి ఐదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ పదవుల్లో గానీ, ఇతర పథకాల మంజూరులో బీసీ, ఎస్టీ మైనార్టీలకు పూర్తిస్థాయిలో ప్రాధాన్యం కల్పించింది వైసీపీ పాలనలోనే అన్నారు. ఎవరెన్ని మాట్లాడినా మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి మరలా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పింఛన్లు తీసుకోవాలంటే ఎండలో, వానలో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి అని, ప్రస్తుత ముఖ్యమంత్రి పాలనలో వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి వేకువజామునే వారింటికే పింఛన్లు అందించిన ఘనత తమదేనన్నారు. సచివాలయ వ్యస్థకు శ్రీకారం చుట్టి అర్హత కలిగిన వారందరికీ పార్టీకతీతంగా పథకాలు అందించిన ఘనత వైసీపీదే అన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానిఫెస్టోలో పొందుపరిచిన 98 శాతం అమలు చేసిన ఘనత తమ పార్టీదేనన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు తెలుగుదేశం పార్టీకి చివరి మహానాడే అన్నారు. గతంలో మహనీయుడు ఎన్టీఆర్‌పై చెప్పులు వేసి ఆయనను పూర్తిగా మానసిక క్షోభకు గురి చేసి హత్య చేసిన నేతలే ప్రస్తుతం ఆయనను పగడడం దారుణంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన అన్ని పథకాలు తాము ప్రస్తుతం అమలు చేస్తున్నదేనని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మానిఫోస్టోలో పొందుపరిచిన ఒక్కటి కూడా అమలు చేయని చంద్రబాబు ప్రస్తుతం డాంబికాలు మాట్లాడడన రాష్ట్ర ప్రజలకు ఎరుకేనన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడీనపటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజ్‌గోపాల్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, వైసీపీ నేతలు చిరంజీవి, అంజన్‌రావు, ప్రసాద్, ఉపసర్పంచ్ మోషా, శివకుమార్‌రెడ్డి , పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బీసీలకు సముచిత స్థానం చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు మే 30, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఉన్న బీసీలకు ఏరంగంలోనైనా సముచిత స్థానం దక్కాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు బీసెల్ అధ్యక్షుడు కప్పిర.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో ప్రత్యేకించి రానున్న రోజుల్లో బీసీలకు వరాలజల్లు కురిపించిన తరుణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడుకి మంగళవారం నగరంలోని మినిబైపాస్‌రోడ్డులో ఉన్న మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రిభాయిపూలే విగ్రహాల వద్ద కప్పిర.శ్రీనివాసులు రాష్ట్ర, నగర, రూరల్ నియోజకవర్గ బీసీనేతలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దివంగత నేత నందమూరి.తారకరామారావు అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీసీలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన వారిని అసెంబ్లీ కూర్చోపెట్టిన ఘనుడన్నారు. టీడీపీ కంటే ముందు కాంగ్రెస్ హయాంలో బీసీలకు ఎలాంటి ప్రాముఖ్యతను ఇవ్వలేదని ఆయన విమర్శించారు. తరువాత అంతటి ప్రాముఖ్యతను ఇస్తున్న ఏకైకవ్యక్తి చంద్రబాబునాయుడేనని కొనియాడారు. అందుకు నిదర్శనం మహానాడులో టీడీపీ అధికారంలోకి రావడంతోనే బీసీల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలేనన్నారు. ఈ పాలాభిషేకంలో పలువురు రాష్ట్ర, నగర, రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పి.శ్రీనివాసులు



**నెల్లూరు మే 30, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరం, బంగ్లాతోటకు చెందిన పొట్లూరి.శ్రీనివాసులను భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2014లో భారతీయ జనతా పార్టీలో చేరిన శ్రీనివాసులు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ గిరిజనుల అనేక సమస్యలను పరిష్కారానికి కృషి చేశారన్నారు. దానిని దృష్టిలో ఉంచుకునే ఈ బాధ్యతను ఆయనకు అప్పగిస్తున్నట్లు ఉమామహేశ్వరరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## బటన్ నొక్కి అర్హుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్న సియం జగన్మోహన్‌రెడ్డి



**కావలి, మే 30 ప్రభాతవార్త** పేద ప్రజలకు అండగా, రైతన్నలకు తోడుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి అర్హుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. సియం జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాలు పాలన పూర్తయిన సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం కావలిలో భారీ మోటార్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. ముసునూరులోని ఎమ్మెల్యే నివాసం నుండి జాతీయ రహదారిపై జెండా చెట్టు సెంటర్ వరకు, అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఎమ్మెల్యే బైక్ ర్యాలీ చేపట్టారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, వైద్య రంగాలపై జగనన్న ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని సియం పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను ఆయన కట్ చేసి వైసిపి నాయకులకు అందజేశారు. వైసిపి నేతలు, కార్యకర్తలు వైసిపి జెండాలు పట్టుకొని పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన బిజెపి మాజీ రాష్ట్ర నేత పసుపులేటి సుధాకర్



**కావలి, మే 30 ప్రభాతవార్త** త్రిపుర కనస్ట్రక్షన్స్ అధినేత, బిజెపి ఓబిసి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్ మంగళవారం హైదరాబాద్‌లో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిశారు. పుష్పగుచ్ఛం చంద్రబాబుకు అందజేశారు. చంద్రబాబుతో పసుపులేటి మాట్లాడారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు కావలి మీడియాకు పసుపులేటి సమాచారం ఇచ్చారు. కావలి నియోజకవర్గం బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామానికి చెందిన పసుపులేటి సుధాకర్ జనసేన పార్టీలో చేరారు. అక్కడి నుంచి బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులుగా ఆ పార్టీలో కొనసాగారు. బిజెపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు ఆయన చంద్రబాబుని కలిశారు. రేపోమాపో టిడిపిలో చేరి కావలి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పాటుపడలే రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కావలి పట్టణంలో పసుపులేటి సుధాకర్ సొంత కార్యాలయాన్ని ఏర్పటు చేశారు కూడా. ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆలోచనలలో ఆయన టిడిపిలో చేరుతున్నట్లు కావలిలో ప్రచారం సాగుతోంది.

## అభ్యంతరకర బ్యానర్లను తొలగించాలంటూ ఎస్పీకి జిల్లా జనసేనాని ఫిర్యాధు



**నెల్లూరు,మే30 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ నాయుకల మనోభావాలు దెబ్బతీసేలా పైకాపా నాయకులు ఏర్పాటుచేసిన బ్యానర్లను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు మంగళవారం జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు తమ పార్టీ అధినేత మీద అసభ్యకర బ్యానర్లను వైకాపా నాయకులు నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. వీటి ఏర్పాటుతో తమ పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వెంటనే వాటిని తొలగించాలని జిల్లాఎస్పీని కోరటం జరిగిందన్నారు. రాజకీయాలు హుందాగా చేయ్యాలని, ఇలా రెచ్చగొట్టి, గొడవలు చేసే రాజకీయాలు చేయటం హానికరమన్నారు. తమ వినతికి ఎస్పీ నాసుకూలంగా స్పందించటం జరిగిందని , నగరమున్సిపల్ కమిషనర్‌తో ఈ విషయాన్ని చర్చిస్తామని, అలాగే ఇప్పటి వరకు ఈ అంశంపై మాను ఎటువంటి ఫిర్యాదులు అందలేదని తెలిజేశారన్నారు. సాధ్యమైనంత త్వరగా బ్యానర్లను తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇవ్వటం జరిగిందనా న్నరు. తాము కోరిన వెంటనే బ్యానర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎప్పీకి వారు కృతజ్ఞతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.ఆలియా, వెంకటేష్, శ్రీకాంత్, ఉదయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ 4సంవత్సరాల పాలన సువర్ణాధ్యాయం



కలిగిరి, మే30, ప్రభాతవార్త;వైయస్ జగన్మోహన్‌రెడ్డి 4సంవత్సరాల పరిపాలన ఈ రాష్ట్రం లో సువర్ణాధ్యాయంగా లికించబడుతుందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి తెలిపారు. వైయస్సార్ పార్టీ 4వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కలిగిరి యంపిడిఓ కార్యాలయం ఆవరణంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా పాల్గొన్న చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ పేదల కళ్లల్లో వెలుగు చూడడమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు.అందుకోసమే ప్రభుత్వ పథకాలనీ నేరుగా పేదల ఖాతాల్లో చేరేవిదంగా కృషిచేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహన్రడ్డి అన్నారు.జగన్‌పాలనలో ప్రజలు సంతోషంగాఉండడమే కాకుండా జగన్పఆలనకోసం పేదప్రజానీకం ఎదురు చూస్తుందన్నారు. మొదటి రెండు సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలా కుతులమైనా ప్రజలు ఆయన వెంట ఉండి నడిపిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా మరిన్ని సేవలు ప్రజలవద్దకే చేర్చారన్నారు. నూతనంగా జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా ప్రజలసమస్యలు తీర్చేందుకుకంకణం కట్టుకున్న మనసున్న ముక్యమంత్రి జగనన్న అనే నినాదంతో ప్రజల్లో నిలిచి పోయారన్నారు.అందుకోసమే రాబోయే ఎన్నికల్లో మరలా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూసేందుకు ప్రజలు శిద్దంగా ఉన్నారన్నారు. కలిగిరిమండలాధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి,వైసిపి నాయకులు మాలేపాటి వెంకి, వై. సతీష్ బాబు, పోలవరపు సుబ్బానాయుడు, సుబ్బారెడ్డి,మండల వైస్ ప్రసిడెంట్,రాజుపాళెం క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త** సప్లమెంటరీ,ఏపీపీఎస్సీ గ్రూప్1,పరీక్షలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్లో 10వ తరగతి,ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ జిల్లాలో వచ్చేనెల 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షల కు 43కేంద్రాల్లో 8400మంది విద్యార్థులు హాజరవుతారన్నారు.పరీక్షల నిర్వహణకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులుసక్రమంగా నిర్వహించాలన్నారు.12.45గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ భద్రత ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు.ఏపీపీఎస్సీ గ్రూప్1 మొయిన్స్ పరీక్షలు వచ్చేనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నోటిఫికేషన్ 28/2022కు సంబంధించి మొయిన్స్ పరీక్షలను కనుపర్తిపాడు ప్రియదర్శిని కళాశాలలో నిర్వహించనున్నట్లు డిఆర్ఓ వెంకటనారాయణమ్మ తెలిపారు.ఉదయం 10గటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలకు అభ్యర్థులందరూ నిర్ణీత సమయంలో చేరుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నుడా విసి బాపిరెడ్డి,ట్రైనీ కలెక్టర్ సంజనాసింహ,అసిస్టెంట్ కమిషనర్ రామారావు,తహశీల్దార్ రాఘవేంధ్రరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



**బుచ్చి మే 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు అద ్యక్షతన నిర్వహిం చారు.సర్పంచ్‌లు,ఎంపిటిసిలు అందరు హాజరు కావాల్సిన ఈ సమా వేశానికి అతి కొద్ది మంది ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరైయ్యారు. ఈ సమావేశంలో పెనుబల్లి ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు జొన్నవాడ-పెనుబల్లి రోడ్డు అత్యంత ప్రమాద భరితంగా మారిందని అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు. ఆర్అండ్ బి అధికరులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అధికారల దృష్టికి తీసుకొని వచ్చారు.వెంటనే స్పందించిన ఎంపిడిఒ నరసింహారావు ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెల్లి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చా రు.ఈకార్యక్రమంలో పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

## ఆన్‌లైన్ హాజరు తప్పకవేయాలి



**వరికుంటపాడు,మే30,ప్రభాతవార్త**;గ్రామ సచివాలయాలలో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగ ఆన్‌లైన్‌లో హాజ రువేయాలని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.మంగళవారం స్తానిక ఎం.పి.డి.ఒ కార్యా లయంలో పంచాయతి కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్షాసమావేశం నిర్వ హించారు .ఈసమావేశంలో ఎం. పి.డి.ఒ మాట్లాడుతు సచివాలయాలలోని సిబ్బంది బయోమెట్రిక్ హాజరువేయడం లేదని విధులకు వస్తున్నారో రాలేదోనని తెలియని పరిస్తితి నెలకొందని తప్పనిసరిగ ఆన్‌లైన్‌లో హాజరు నమోదుచేయాలని అన్నా రు.పద్ధతి మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.సచివాలయాలు అందించే సేవలను మరింతపెంచాలని సూచించారు.స్పందన అర్జీలలో పంచాయతి కార్యదర్శులు వేగంగ స్పందించి పరిష్కరించాలని తెలిపారు.సమావేశంలో హౌసింగ్ ఎ.ఇ భాస్కర్ రావు మాట్లాడుతు జగనన్న లేఅవుట్లలో నివాసాలు కట్టేలాలేవని అవి ప్రస్తుతం అడవులను తలపిస్తున్నాయన్నారు.గ్రామ పంచాయతి నిధులతో ఆలే అవుట్లను బాగు చేయించాలని పంచాయతి కార్యదర్శులను కోరారు.గ్రామాలలో వుండే నాయకులు సహక రిస్తేనే పేదలకు ఇళ్ళు అందించగలమని అన్నారు. ఈఒపిఆర్‌డి సురేష్‌బా బు,కార్యాలయ సీనియ ర్,జూనియర్ సహాయకులు సీతారామాంజ నేయులు,రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం లక్ష్యాలు సాధించాలి



**వరికుంటపాడు,మే30,ప్రభాతవార్త**;మండలంలో జరుగుతున్న ఉపాదిహామి పనులలో వందశాతం లక్ష్యాలు సాధించాలని ఉదయగిరి క్లస్టర్ ఎ.పి.డి గాయత్రీదేవి అన్నారు.మంగళవారం స్తానిక ఉపాదిహామి కార్యాలయంలో ఉపాదిసిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు కొలతల ప్రకారంపనులు జరిగేలా చూడాలని కూలీలకు272రూపాయల వేతనం అందేల పనులు చేయించా లన్నారు.ఈవారంకు సంబందించి 3500మంది కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు.వేసవికాలం దృష్ట్యా పనులు జరుగుతున్న ప్రాంతంలో త్రాగునీటి సౌకర్యంతోపాటు,నీడ వసతి కల్పించాలన్నారు.ఇన్‌చార్జ్ ఎ.పి.ఒ హజరత్‌నాయక్,క్లస్టర్ టి.ఎ చెన్నయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలి బీభత్సం



**వరికుంటపాడు,మే30,ప్రభాతవార్త**;మండలంలో మంగళవారం ఈదురుగాలులు బీభత్సాన్ని సృష్టించింది.ఉన్నట్టుండి వాతావరణంలో మార్పులు రావడం గాలులువిపరీతంగ వీయడంతో గొల్లపల్లి గ్రామ బి.సి కాలనీకి వెళ్ళే దారిలో విద్యుత్‌స్తంబం నెలకొరిగింది.ఆసమయంలో విద్యుత్ సరఫరాలేకపోవడంతో ప్రమాదం తప్పినట్లైంది.అలాగే నారశింహాపురంలోని రామాలయంలో గాలులు వర్షం కారణంగ ధ్వజస్తంబం కిందపడిపోయింది.ఈగాలులవల్ల అనేకగ్రామాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

## కోరంలేక మండల సమావేశం వాయిదా



**కలిగిరి, మే30, ప్రభాతవార్త;**కలిగిరి మండల సర్వసబ్య సమావేశం మంగళవారం కోరంలేక వాయిదా పడింది.యంపిడిఓ అద్యక్షతన కలిగిరి మండలసర్వసబ్య సమావేశం మంగళ వారం ఉదయం 11.30 నిమిషాలకు ప్రారంభమవ్వగా మండలాద్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి,జడ్పీటీసీపాలూరి మాల్యాద్రిరెడ్డి, యంపిడిఓ కళాదర్‌రావులు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కొందరు ప్రజాప్రతినిదులు, అది కారులు,సర్పంచిలు హాజరైనా పూర్తి స్తాయిలో సబ్యులు హాజరుకాలేదు. దీనితో యసభను వాయిదా వేస్తు_న్నట్లు యంపిడిఓ ప్రకటించారు.

## రైతులకు ఆదాయం పెంచాలి



**నెల్లూరు కార్పొరేషన్,మే30,ప్రభాతవార్త** పశు వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పశుపోషణలో రైతులకు సలహాలు,సూచనలు అందించి రైతుల ఆదాయం పెంచాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు.కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో పసు సంవర్ధకశాఖ అధికారులతో మంగళవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ అదనపు ఆదాయాన్నిచ్చే పశువులకు,గొర్రెలకు,మేకలకు తదితర వాటికి సరైన సమయంలో వ్యాధి నిరోదక టీకాలు వేసి వాటిని సంరక్షి ంచాలన్నారు.పశువైద్యులు క్షేత్రస్థాయిలో పర్య టించాలని విజ్ఞాన బడులకు హాజరై రైతులతో పశుపోషణపట్ల అవగాహన పెంచి,ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులుమహేశ్వరుడు జిల్లాలో పశు సంవర్ధక అమలు చేస్తున్న పథకాలైన పాడి పశువుల మేతకు అందిస్తున్న సహకారం,పశు విజ్ఞానబడులు,తదితర అంశాలను సమావేశం వివరించారు. నెల్లూరు బ్రీడ్ గొర్రెలకు రాష్ట్రవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందన్నారు. పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్లు,అసిస్టెంట్ డైరెక్టర్లు,వెటర్నరీ సర్జన్లు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పరిశీలన



**నెల్లూరుసిటీ,మే30,ప్రభాతవార్త** నెల్లూరు హరినాథపురం సెంటర్‌లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులను నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ నెలలో ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తామని తెలిపారు.ఫ్లైఓవర్ నిర్మాణంలో నెల్లూరు వాసుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్,విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,కార్పొరేటర్లు వేనాటి శ్రీకాంత్‌రెడ్డి,కర్తం ప్రతాప్‌రెడ్డి, వేలూరు మహేష్,నీలి రాఘవరావు,వేలూరు మహేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.